www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 8 డిసెంబర్ 2024

డ్రెయినేజీల్లో పూడికతీత పనుల పరిశీలన

ప్రజాశక్తి - నరసాపురం

పట్టణంలో ప్రధాన డ్రెయినేజీల్లో పూడికతీత పనులను మున్సిపల్ కమిషనర్ ఎం.అంజయ్య శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య పనులపై ఎటువంటి నిర్లక్ష్యమూ వహించొద్దన్నారు. డోర్ టు డోర్ తడిచెత్త, పొడి చెత్త వేర్వేరుగా సేకరణకు సంబంధించి పురోగతిని ప్రతి పనివారిని ఆయన అడిగి తెలుసుకున్నారు. దోమల నిర్మూలనకుగాను ఎంఎల్ ఆయిల్ స్ప్రే చేయించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ వేంద్ర ప్రసాద్, శానిటరీ మేస్త్రీ కిషోర్, నరేష్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

డ్రెయినేజీని పరిశీలిస్తున్న కమిషనర్ అంజయ్య

ఆహార కల్తీ అరికట్టేదెవరు..!

- విచ్చలవిడిగా నాణ్యత లేని ఆహార పదార్థాల విక్రయాలు
- పెద్దపెద్ద హోటళ్ల నుంచి స్ట్రీట్ ఫుడ్ వరకూ అంతా కల్తీమయమే
- కలర్స్, నాణ్యత లేని నూనెల వాడకం వంటి ఎన్నో దుశ్చర్యలు
- కల్తీ ఆహారంతో రోగాల బారిన ప్రజలు
- ఫుడ్ సేఫ్టీ శాఖాధికారులు ఉన్నారా అని అనుమానాల వెల్లువ

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

రెండు జిల్లాల ప్రజలను పట్టిపీడిస్తున్న ప్రధాన సమస్యల్లో ఆహారపు కల్తీ ఒకటి. నిత్యావసర వస్తువుల కల్తీ నుంచి రోజువారీగా హోటళ్లలో తినే ఆహారం సైతం విషతుల్యంగా మారడంతో జనం పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఊహించని రోగాలబారిన పడుతూ జనం ఆసుపత్రుల చుట్టూ తిరగలేక నరకయాతన పడుతున్నారు. పెద్దపెద్ద హోటళ్ల నుంచి స్ట్రీట్ ఫుడ్ వరకూ ప్రతిచోటా విచ్చలవిడిగా కల్తీ సాగుతోంది. ఆహారపు కల్తీపై రెండు జిల్లాల్లోని అధికార యంత్రాంగం తమకు ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తుందనే విమర్శలు విన్పిస్తున్నాయి. ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో పెద్ద పెద్ద రెస్టారెంట్లు ప్రతి పట్టణంలోనూ పదుల సంఖ్యలో ఉన్నాయి. స్ట్రీట్ ఫుడ్ అమ్మకాలు పట్టణాల నుంచి పల్లెల వరకూ విచ్చలవిడిగా సాగుతున్నాయి. ప్రతిఒక్కరూ ఫుడ్ డెలివరీ సంస్థల నుంచి ఆర్డర్ పెట్టుకుని రప్పించుకుంటున్నారు. ఒక్క ఏలూరు నగరంలోనే ప్రతిరోజూ రెండు వేల వరకూ ఫుడ్ ఆర్డర్స్ డెలివరీ అవుతున్నట్లు తెలుస్తోంది. రెండు జిల్లాల్లోని ప్రధాన పట్టణాల్లో ప్రతిరోజూ వెయ్యి నుంచి రూ.రెండు వేల వరకూ ఫుడ్ ఆర్డర్స్ డెలివరీ జరుగుతున్నట్లు అంచనా. ఇక స్ట్రీట్ ఫుడ్ తినేవారి సంఖ్యకు కొదవే లేదని చెప్పొచ్చు. ఫుడ్‌సేఫ్టీకి సంబంధించి నిబంధనలు సక్రమంగా అమలు కాని పరిస్థితి నెలకొంది. నిల్వ మాంసం, కలర్స్ కలపడం, నాణ్యమైన వంటనూనెలు వాడకపోవడం ఆరోగ్యాన్ని కబళించే అనేక రకాల పదార్థాలను కలుపుతున్న పరిస్థితి ఉంది. కూల్‌డ్రింక్స్, జ్యూస్‌లు ఇలా తాగే పానీయాలు సైతం కల్తీమయమవుతున్నాయి. దీంతో వృత్తి రీత్యా బిజీగా ఉంటూ బయట ఆహారం తినే జనం అనారోగ్యం బారిన పడుతున్నారు. దీంతో ఊహించని అనేక రోగాలు జనాలను చుట్టుముడుతున్నాయి. ఇటీవల కాలంలో రెండు జిల్లాల్లోనూ కేన్సర్ రోగులు అత్యధికంగా పెరుగుతున్నారు. ఆహారం కల్తీ కేన్సర్ రోగుల పెరుగుదలకు ఒక కారణంగా వైద్యులు చెబుతున్నారు. ఆహారపు కల్తీ అతి పెద్ద సమస్యగా ఉంది. ఈ సమస్యపై అధికారులు కనీసం దృష్టి సారించకపోవడం విస్మయం కల్గిస్తోంది. ఆహారం కల్తీని అరికట్టేందుకు కనీస చర్యలు కూడా తీసుకుంటున్నట్లు ఎక్కడా కన్పించడం లేదు. అది. కాం ం ల ం పట్టించుకోకపోవడంతో కల్తీ మహమ్మారి జిల్లాలో రోజురోజుకీ విస్తరిస్తోంది. ఆహారపు కల్తీపై జిల్లా ఉన్నతాధికారులుసైతం పెద్దగా సమీక్షించి చర్యలు తీసుకున్న దాఖలాల్లేవనే విమర్శలు విన్పిస్తున్నాయి.

ఫుడ్ సేఫ్టీశాఖ కార్యాలయం

ఫుడ్ సేఫ్టీ శాఖ పని చేస్తుందా..?

ప్రజల ఆరోగ్యాన్ని కబళిస్తున్న ఆహారపు కల్తీని అరికట్టేందుకు పని చేయాల్సిన ఆహార భద్రత, ప్రమాణాల అమలు (ఫుడ్‌సేఫ్టీ) శాఖ జిల్లాలో ఉందా అనే సందేహం అందరిలోనూ నెలకొంది. ఏలూరు కోటదిబ్బపై ఈ శాఖ కార్యాలయం ఉంది. ఇక్కడ అధికారులు ఫుడ్‌సేఫ్టీపై ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారో ఏఒక్కరికీ తెలియని పరిస్థితి. దాడులు ఏమైనా చేశారా.. కేసులు ఏమైనా నమోదయ్యాయా.. ఆహారం కల్తీపై తీసుకుంటున్న చర్యలు ఏమిటో ఏఒక్కరికీ అంతుచిక్కని ప్రశ్నగానే ఉంటోంది. ఈ కార్యాలయానికి ఎప్పుడు వెళ్లినా కంప్యూటర్ ఆపరేటర్లు తప్ప ఎవరూ కన్పించరు. ఏదైనా సమాచారం అడిగినా పట్టించుకోరనే విమర్శలు ఉన్నాయి. సిబ్బంది తక్కువగా ఉన్నారనే కారణంతో ఆహారం కల్తీపై ఈ శాఖాధికారులు పెద్దగా దృష్టి సారించడం లేదని తెలుస్తోంది. ఆహార భద్రతా ప్రమాణాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ చేపట్టిన కార్యక్రమాలు సైతం పెద్దగా లేవంటే ఆశ్చర్యపోవాల్సిందే. ఏలూరు నగరంలోనే పెద్దఎత్తున విచ్చలవిడిగా ఆహారపు కల్తీ సాగుతోంది. అధికారులు దాడులు చేస్తే వ్యాపారుల్లో ఎంతోకొంత భయం ఉంటుంది. పెద్దగా పట్టించుకోకపోవడంతో ఆహారపు కల్తీ విచ్చలవిడిగా సాగుతుందనే చర్చ జనాల్లో నెలకొంది.

ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేస్తేనే కల్తీకి చెక్

ఆహారపు కల్తీని అరికట్టేందుకు జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జనం కోరుతున్నారు. టాస్క్‌ఫోర్స్ పేరుతో ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేసి తనిఖీలు చేపడితేనే కల్తీకి చెక్ పడుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇవి నిరంతరం కొనసాగుతుంటే ఆహారపు కల్తీకి కొంతమేరకైనా అడ్డుకట్ట వేసే అవకాశం ఉంటుంది. ఇటీవల రెండు జిల్లాల్లో వస్తున్న రోగాలకు ప్రధాన కారణం నిత్యావసర, ఆహార పదార్థాల కల్తీనే అనే అభిప్రాయం ప్రజల్లో నెలకొంది. ఫుడ్ సేఫ్టీ అధికారులు తమ విధులు సక్రమంగా నిర్వర్తించేలా రెండు జిల్లాల ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటేనే జనానికి మేలు చేకూరే అవకాశం ఉంది.

సృజనాత్మకత పెంపునకే యువ ఉత్సవ్

జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

ప్రజాశక్తి - నరసాపురం

యువతలో సృజనాత్మకతను పెంపొందించేందుకు యువ ఉత్సవ్ వంటి కార్యక్రమాలు దోహదపడతాయని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. శనివారం స్థానిక వైఎన్ కళాశాలలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా యువ ఉత్సవ్ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేశారు. తొలుత డిఆర్‌డిఎ ఆధ్వర్యంలో ఎస్‌హెచ్‌జిలు రూపొందించిన వివిధ వస్తువుల స్టాల్స్‌ను, సైన్స్ విజ్ఞాన పరికరాల ప్రదర్శనను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన వివిధ ప్రాజెక్టులను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తదుపరి వివేకానందుడు చిత్రపటానికి పూలమాల వేసి, యువ ఉత్సవ్ కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ వివేకానందుడిని స్మరించుకుంటూ యువ ఉత్సవ్‌ను నిర్వహించుకోవడం ఎంతో సంతోషించదగిన విషయమన్నారు. ఇటువంటి కార్యక్రమాలు యువతలోని సృజనాత్మకతను వెలికితీయడానికి ఎంతగానో దోహదపడతాయన్నారు. యువత ఏదోక అంశంలో తన ప్రయత్నాన్ని తప్పక చేయాలని సూచించారు. ప్రయత్న పూర్వకంగా సాధించలేనిదేమీ లేదని గుర్తు చేశారు. జిల్లాస్థాయి యువ ఉత్సవ్‌ను యువత అంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇండియా 2047 అనే అంశంపై పెయింటింగ్, కవిత్వం, మొబైల్ ఫొటోగ్రఫీ, సైన్స్ విజ్ఞాన పరికరాల ప్రదర్శన, శాస్త్రీయ జానపద నృత్య పోటీల్లో చక్కని ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో నరసాపురం ఆర్‌డిఒ దాసి రాజు, జిల్లా యువజన అధికారి దూలం కిషోర్, డిఆర్‌డిఎ పీడీ ఎంఎస్ఎస్.వేణుగోపాల్, తహశీల్దార్ టి.రాజరాజేశ్వరి, మున్సిపల్ కమిషనర్ ఎం.అంజయ్య, డిఎస్‌పి డాక్టర్ జి.శ్రీవేద, వైఎన్ కాలేజీ కరస్పాండెంట్ సిహెచ్.సత్యనారాయణ, ప్రిన్సిపల్ కనకారావు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను సత్కరిస్తున్న వైఎన్ కళాశాల యాజమాన్యం

హెచ్ఐవి బాధితులకు అన్ని విధాలా సాయం

మంత్రి రామానాయుడు

ప్రజాశక్తి - పాలకొల్లు

హెచ్ఐవి బాధితులకు అన్ని విధాలా సాయం అందిస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ముఖ్యంగా గర్భిణులకు శస్త్ర చికిత్స సమయంలో ఒక్క రూపాయి ఖర్చు లేకుండా అవసరమైన వైద్య సేవలు అందేలా చూస్తానన్నారు. పాలకొల్లు క్లాత్ అండ్ యారన్ మర్చంట్స్ భవనంలో శనివారం ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో హెచ్ఐవి బాధితులకు పౌష్టికాహారం, నిత్యావసర సరుకులను ఉచితంగా మంత్రి నిమ్మల రామానాయుడు, కళ్యాణదుర్గం ఎంఎల్ఎ సురేంద్రబాబు చేతుల మీదుగా పంపిణీ చేశారు. బాధితులకు భోజనాలు ఏర్పాటు చేసిన మంత్రి స్వయంగా ఆహార పదార్థాలు వడ్డించారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ మదర్ థెరిస్సా స్ఫూర్తితో 2005లో తన తండ్రి ధర్మారావు పేరిట ఫౌండేషన్ ఏర్పాటు చేసి గత 18 సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే హెచ్ఐవి బాధితులకు వైద్యం ఎంత అవసరమో, పౌష్టికాహారం కూడా అంతే అవసరమనే ఉద్దేశంతోనే ఉచితంగా అందిస్తున్నట్లు చెప్పారు. వైసిపి ప్రభుత్వంలో హెచ్ఐవి బాధితులకు ఉన్న అదనపు పెన్షన్‌ను రద్దు చేసిన ఘనుడు జగన్ అని విమర్శించారు. కళ్యాణదుర్గం ఎంఎల్ఎ సురేంద్రబాబు మాట్లాడుతూ మంత్రి నిమ్మల రామానాయుడు తండ్రి పేరుతో స్థాపించిన ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు ఉన్నమట్ల కబర్ధి, బోనం నరసయ్య, జివి, కోడి విజయభాస్కర్, మహ్మద్ జానీ, పొట్నూరి శ్రీనివాస్, పీతల శ్రీనివాస్, ఎర్రంశెట్టి పద్మారావు, ధనాని సూర్యప్రకాష్, దీప్తి అప్పారావు, కొమ్ముల మురళీకృష్ణ, బోణం మునసబు, శిడగం సురేంద్ర, బిట్రా లక్ష్మీనారాయణ, మల్లంపల్లి ఫకీర్‌బాబు, పోతినిడి రాజా పాల్గొన్నారు.

పౌష్టికాహారం అందిస్తున్న మంత్రి రామానాయుడు

తల్లిదండ్రులు అన్నింటిలో భాగస్వాములు కావాలి

మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశంలో కలెక్టర్ నాగరాణి

ప్రజాశక్తి - నరసాపురం

తల్లిదండ్రులు తమ పిల్లలు చదువుతున్న పాఠశాలకు సంబంధించిన అన్ని విషయాల్లో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. శనివారం స్థానిక ఎస్ఎన్ఎస్ మున్సిపల్ హైస్కూల్‌లో నిర్వహించిన మెగా పేరెంట్, టీచర్ ఆత్మీయ సమావేశానికి కలెక్టర్‌తోపాటు ఎస్‌పి అద్నాన్ నయీం అస్మీ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. తరగతి గదికి వెళ్లి విద్యార్థులను ఆప్యాయంగా పేరు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కరచాలనం చేశారు. ప్రతి క్లాస్‌రూమ్‌కు ఎంతమంది విద్యార్థులను కేటాయించారని ప్రధానోపాధ్యాయురాలిని అడిగి తెలుసుకున్నారు. వివిధ ఆటల్లో రాణిస్తున్న విద్యార్థులను ఈ సందర్భంగా ఆమె అభినందించారు. క్లాస్‌రూమ్‌లోని డిజిటల్ బోర్డును పరిశీలించారు. అందరూ బాగా చదవాలని, స్వశక్తితో ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఎస్ఎంసి ఛైర్‌పర్సన్ ఎ.కరుణకుమారి అతిథులను వేదికపై ఆహ్వానించగా కలెక్టర్ జ్యోతి వెలిగించి సమావేశాన్ని ప్రారంభించారు. అనంతరం పాఠశాల విద్యార్థి ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శన ఆహుతులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ పాఠశాలల తల్లిదండ్రులు పాఠశాల బాగోగుల్లో పాలుపంచుకోవాలన్నారు. తల్లిదండ్రుల త్యాగాల ఫలితంగా పిల్లలు ఉన్నత స్థాయికి ఎదుగుతారని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, తోటివారి పట్ల ఎల్లప్పుడూ కృతజ్ఞతా భావం కలిగి ఉండాలని సూచించారు. అతిగా సెల్‌ఫోన్ వినియోగంతో భవిష్యత్తు పాడు చేసుకోవద్దని ఉద్బోధించారు. చిన్నారి ప్రదర్శించిన కూచిపూడి నాట్యం వంటి తదితర అంశాలపై దృష్టి సారించాలన్నారు. మత్తు పదార్థాల జోలికి ఎట్టి పరిస్థితుల్లో వెళ్లరాదని, ప్రతి విద్యార్థీ ఎదిగి సంఘంలో మంచి పేరు ప్రతిష్టలు కలిగి ఉండాలని కలెక్టర్ ఆకాంక్షించారు. జిల్లా ఎస్‌పి అద్నాన్ నయీం అస్మీ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల వ్యవహార శైలి, ఏం తింటున్నారు, ఏం చేస్తున్నారు అనేది ఎప్పుడూ గమనిస్తూ, వారికి మార్గనిర్దేశం చేయాలన్నారు. మంచి, చెడు అలవాట్ల వ్యత్యాసాలను స్పష్టంగా తెలియజేయాలన్నారు. తొలుత తరగతి బయట ఏర్పాటు చేసిన డెస్క్‌లో ఆ తరగతి ఉపాధ్యాయులు, విద్యార్థి, వారి తల్లిదండ్రులతో కూర్చుని విద్యార్థి సమగ్ర ప్రగతి నివేదికను చర్చిస్తున్న సందర్భంలో కలెక్టర్ కూడా వారితో కూర్చుని పరిశీలించారు. ఈ సందర్భంలో ఉపాధ్యాయులకు పలు సూచనలు చేసి, తల్లిదండ్రులకు ఈ కార్యక్రమ ముఖ్యోద్దేశాన్ని వివరించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో విద్యార్థుల తల్లులు వేసిన రంగోలి ముగ్గులను, విద్యార్థులు తండ్రులు టగ్ ఆఫ్ వార్ (తాడు లాగు పోటీ)ను పరిశీలించి, విజేతలైన తల్లిదండ్రులతో పాఠశాలపై అభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని సిహెచ్.గీతాబాల పాఠశాల పనితీరు, అవసరమైన మౌలిక సదుపాయాలు, చేపట్టాల్సిన కార్యాచరణ ప్రతిపాదనలతో కూడిన పాఠశాల ప్రగతి నివేదికను చదివి వినిపించారు. మహిళా పోలీస్ సైబర్ నేరాలపై ఎలా అప్రమత్తంగా ఉండాలనేది వివరించగా, పాఠశాల విద్యార్థి డాక్టర్ సోనియా మాట్లాడుతూ ఒక లక్ష్యంతో చదివితే జీవితంలో అనుకున్నది సాధించగలమన్నారు. ఒక విద్యార్థి తల్లి మాట్లాడుతూ ఉపాధ్యాయులు పిల్లలకు బాగా చదువు చెబుతున్నారని, అయితే పాఠశాలలో కొందరు విద్యార్థులు గ్రూపులుగా ఉంటున్నారని, ఇది మంచి పరిణామం కాదని, మనమందరం ఒకటే అనే భావంతో ఉండాలని సూచించారు. తర్వాత ఎస్ఎంసి ఛైర్మన్, తల్లిదండ్రులు, ఆహ్వానితులు, ఉపాధ్యాయులచే పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపుతామని, పాఠశాల అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములమవుతామని ప్రతిజ్ఞ చేయించారు. ఆహ్వానితులు, తల్లిదండ్రులు, దాతలు, ఎస్ఎంసి సభ్యులు, విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో డిఇఒ నారాయణ, ఆర్‌డిఒ దాసి రాజు, డిఎస్‌పి డాక్టర్ జి.శ్రీవేద, ఎస్ఎంసి ఛైర్‌పర్సన్ ఎ.కరుణకుమారి, తహశీల్దార్ టి.రాజరాజేశ్వరి, మున్సిపల్ కమిషనర్ ఎం.అంజయ్య, ఎంఇఒ బి.పుష్పరాజు, జాన్ ప్రభాకర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్‌పి



ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ముఖాముఖిని పరిశీలిస్తున్న కలెక్టర్

గోనెసంచుల సేకరణకు మిల్లర్లు సహకరించాలి

జాయింట్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి - తణుకు రూరల్

రైతు సేవా కేంద్రాల వద్ద గోనె సంచుల కొరత తలెత్తకుండా రైస్ మిల్లర్లు సహకరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో శనివారం రైస్‌మిల్లర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ధాన్యం కొనుగోలు చివరి దశకు వచ్చిన నేపథ్యంలో రైతుసేవా కేంద్రాలకు మరికొన్ని సంచుల అవసరం ఉందన్నారు. ఈ సమావేశం ద్వారా మిల్లర్ల నుంచి ఒక్క రోజులోనే లక్ష గోనె సంచులు సేకరించినట్లు తెలిపారు. వాటిని ఆయా రైతుసేవా కేంద్రాలకు పంపిస్తున్నామన్నారు. రానున్న రెండు రోజుల్లో మరో 75 వేలు గోనె సంచులు సేకరించి అందుబాటులోకి తేనున్నట్లు వివరించారు. గోనె సంచుల విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం ఆర్‌డిఒ ఖతీబ్ కౌసర్ బాను, తహశీల్దార్ డివివిఎస్.అశోక్‌వర్మ, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

దట్టంగా అలుముకున్న మంచు

ప్రజాశక్తి - మొగల్తూరు

మండలంలోని గ్రామాలలో శనివారం మంచు దట్టంగా అలుముకుంది. దీంతో ఉదయం 9 గంటల వరకు కూడా మంచు ఉండడంతో వాహన చోదకులకు దారి కనిపించక ఇబ్బందులు పడ్డారు. పనులకు వెళ్లే కార్మికులు కూడా తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. పచ్చని చెట్ల మధ్య అలముకున్న మంచు ప్రకృతి ప్రేమికులను ఆకట్టుకుంది.

పాలకొల్లు : పాలకొల్లు పట్టణంలో శనివారం తెల్లవారుజామునుంచి మంచు దుప్పటి కప్పుకుంది. దీంతో ఉదయం ఎనిమిదిన్నర అయినా వాహనదారులు ఇక్కట్లు పడ్డారు. ప్రస్తుత సీజన్‌లో ఇదే ఎక్కువగా మంచు పట్టడం అని స్థానికులు చెబుతున్నారు. దారిన వెళ్లే ప్రయాణికులు కొంత ఇబ్బంది పడ్డారు.

మొగల్తూరులో..

ఆక్రమణలు తొలగించరా!

ఆటస్థలానికి కరువైన రక్షణ

ఆక్రమణలు తొలగిస్తే ప్రహరీ నిర్మించుకుంటాం

తహశీల్దార్‌ను కోరిన హెచ్‌ఎం శ్రీనివాస్, గ్రామస్తులు

ప్రజాశక్తి - వీరవాసరం

వీరవాసరం ఎంఆర్‌కె జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఆక్రమణలు తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని స్కూల్ ప్రధానోపాధ్యాయుడు జుత్తిగ శ్రీనివాస్, గ్రామస్తులు మద్దాల తాతారావు, సబ్బారపు వెంకట్రావులు తహశీల్దార్ ఎవి.రామాంజనేయులను శనివారం కోరారు. గతంలో హైస్కూల్‌కు సంబంధించిన స్థలం ఆక్రమణలు గుర్తించి, హద్దులు గుర్తించి మార్కింగ్ వేయడం జరిగిందని వారు తహశీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. ఆక్రమణలు ఎంతమేరకు జరిగిందో తహశీల్దార్ పరిశీలించారు. ఆక్రమణల వల్ల ఆటస్థలానికి రక్షణ లేకుండా పోయిందని గ్రామస్తులు తెలిపారు. గతంలో ఇక్కడ పనిచేసిన హైస్కూల్ యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల హైస్కూల్ స్థలం ఆక్రమణకు గురైందన్నారు. ఆక్రమణలు తొలగించే విధంగా అధికారులు చర్యలు తీసుకుంటే హైస్కూల్‌లో ఆట స్థలానికి ప్రహరీ నిర్మించుకుని రక్షణ ఏర్పాటు చేసుకుంటామని వారు తహశీల్దార్‌కు వివరించారు. ఆ దిశగా అధికారులు ముందుకు వస్తారో లేదో వేచి చూడాల్సి ఉంది.

హైస్కూల్‌లో ఆక్రమణలు పరిశీలిస్తున్న తహశీల్దార్

కుమ్ములాటల్లో నేతలు.. కష్టాల్లో ప్రజలు..!

అధికారం కోల్పోయినా వైసిపిని అంతర్గత విభేదాలు వీడటం లేదు. అదే సమయంలో అధికార పార్టీ గూటికి చేరాలనుకునే ప్రతిపక్ష పార్టీ నేతలపై అధికార పక్షం నుంచి వ్యతిరేకత వ్యక్తం కావడం సర్వత్రా చర్చనీయాంశమవుతోంది. ఇదే సమయంలో విద్యుత్ ట్రూఅప్, సర్దుబాటు ఛార్జీల మోత, ఆకాశాన్నంటుతున్న నిత్యావసరాల ధరల మోతతో జనం అష్టకష్టాలు పడుతున్నారు.

మాజీ డిప్యూటీ సిఎం, తాడేపల్లిగూడెం మాజీ ఎంఎల్ఎ కొట్టు సత్యనారాయణపై ఆ నియోజకవర్గంలోని వైసిపి నేతలే తిరుగుబావుటా ఎగురవేయడం గమనార్హం. నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా కొట్టు సత్యనారాయణ వైఖరి ఏమాత్రం ఆమోద యోగ్యంగా ఉండటం లేదని, కార్యకర్తలను సైతం వేధిస్తున్నారంటూ నియోజకవర్గంలోని పలువురు నేతలు సమావేశమై బహిరంగ ఆరోపణలు చేయడం గమనార్హం. సాధారణంగానే కొట్టు మంత్రిగా పని చేస్తున్న కాలంలోనే పలు ఆరోపణలు వచ్చాయి. కొట్టు వ్యవహార శైలి సైతం విమర్శలను మూటగట్టుకుంది. ఇదే క్రమంలో ఎన్నికల ముందు భీమవరంలో నిర్వహించిన సిద్ధం సభలో తాడేపల్లిగూడెం ఎంఎల్ఎ అభ్యర్థిగా కొట్టు సత్యనారాయణను పరిచయం చేస్తూ 'అన్న మాట కఠినమేగాని, మనసు వెన్న' అంటూ వైసిపి అధినేత జగన్ వ్యాఖ్యానించడం విశేషం. ఈ క్రమంలో వైసిపి అధికారం కోల్పోయాక స్వపక్ష నేతలే తిరుగుబావుటా ఎగురవేయడం ఇటు కొట్టుకు, అటు వైసిపికి కచ్చితంగా ఇబ్బందికరమేనని పలువురు విశ్లేషిస్తున్నారు.

వైసిపిలో అంతర్గత కుమ్ములాటలు ఇలా ఉండగానే వైసిపి నుంచి టిడిపి గూటికి చేరుతున్న నేతలతో ఆ పార్టీలోని నేతలకు పొసగకపోవడం అధిష్టానానికి ఇబ్బందికరంగా మారింది. మాజీ డిప్యూటీ సిఎం ఆళ్ల నాని ఇటీవల టిడిపిలో చేరుతున్నట్లు పెద్దఎత్తున ప్రచారం సాగింది. అయితే టిడిపి ఏలూరు నియోజకవర్గ నేతలు నాని చేరికను తీవ్రంగా ప్రతిఘటించడంతో అది కాస్తా నిలిచిపోయింది. ఇదే క్రమంలో టిడిపి నేతలు నానిపై విమర్శల వర్షం కురిపించడం ప్రారంభించారు. అయితే టిడిపి అధిష్టానం మాత్రం నానిని పార్టీలో చేర్చుకునేందుకు సుముఖంగా ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. ఈలోపు స్థానిక నేతలకు సర్దిచెప్పే బాధ్యత పార్టీ జిల్లా నేతకు, అలాగే ప్రజాప్రతినిధుల్లో కొందరికి బాధ్యత అప్పగించినట్లు సమాచారం. ఏదేమైనా వైసిపి నేతల రాకతో టిడిపి అధిష్టానానికి ఒకింత ఇబ్బందులు తప్పడం లేదని ప్రస్తుత పరిస్థితులు చెప్పకనే చెబుతున్నాయి.

ఓపక్క నిత్యావసరాల ధరలతో సతమవుతుండగానే విద్యుత్ ట్రూఅప్ ఛార్జీల మోత జిల్లావాసులకు గుదిబండగా మారింది. ఓపక్క ఉపాధి లేని పరిస్థితి, మరోపక్క ధరలు ఆశాన్నంటుతున్న తరుణంలో మార్కెట్‌లో అప్పు పుట్టక పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో విద్యుత్ ట్రూఅప్ ఛార్జీలు, సర్దుబాటు ఛార్జీలు జనానికి గుదిబండగా మారాయి. ప్రస్తుతం బిల్లులు చూసి జనం లబోదిబోమంటున్నారు. సాధారణంగా వచ్చే బిల్లుకన్నా కనీసం రూ.200కుపైగా అదనపు బిల్లు వచ్చిందని వినియోగదారులు వాపోతున్నారు. శీతాకాలం కావడంతో ఎసిలు, ఫ్యాన్లు పెద్దగా వాడని నేపథ్యంలోనే బిల్లులు కట్టలేని పరిస్థితి ఉందని, వేసవిలో పరిస్థితి ఎలా ఉంటుందోనని తలలు పట్టుకుంటున్నారు. ప్రస్తుతం బిల్లులు చూసి షాకవుతున్న వినియోగదారులు సొమ్ము చెల్లించాల్సిన సమయానికి ఎలా ప్రతిస్పందిస్తారో వేచిచూడాలి. ఏదేమైనా ప్రజా సమస్యలపై పోరాడాల్సిన ప్రతిపక్ష నేతలు పక్క చూపులు చూస్తుండగా.. జనం మాత్రం కష్టాల్లో కొట్టుమిట్టాడుతున్నారు.

-విఎస్ఎస్‌వి.ప్రసాద్

15న సేవ్ ద గర్ల్, చైల్డ్ 2కె రన్

రాష్ట్ర జల వనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు

పాలకొల్లు : ఆడపిల్లలను రక్షించుకుందాం.. భ్రూణ హత్యలు నిర్మూలిద్దాం.. దాడులు, అత్యాచారాలు, హత్యలను అరికడదామనే నినాదంతో పాలకొల్లులో ఈనెల 15న జరగబోయే సేవ్ ద గర్ల్ చైల్డ్, 2 కె రన్ కార్యక్రమాన్ని సమిష్టిగా విజయవంతం చేద్దామని రాష్ట్ర జల వనరుల శాఖా మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. స్థానిక క్లాత్ అండ్ మర్చంట్స్ భవనంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. ఎంఎల్ఎ అంటే ప్రభుత్వం చేసే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించడమే కాదు, సామాజిక చైతన్య కార్యక్రమాలు కూడా నిర్వహించాలనే ఉద్దేశంతో తన తండ్రి ధర్మారావు పేరిట 2005లో ఏర్పాటు చేసిన ధర్మారావు ఫౌండేషన్ ద్వారా పాలకొల్లు నియోజకవర్గంలో చేపట్టిన అనేక చైతన్య కార్యక్రమాల్లో భాగంగా 2014వ సంవత్సరం నుంచి ప్రతి రెండేళ్లకు ఒకసారి సేవ్ ద గర్ల్, 2కె రన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అందులో భాగంగా ఈ సంవత్సరం కూడా పాలకొల్లులోని గాంధీ బొమ్మ సెంటర్ వద్ద తలపెట్టడం జరిగిందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్ సి.నాగరాణి, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ అమ్రాపాలి, గాయకురాలు మధుప్రియ, బ్రహ్మముడి సీరియల్ నటి దీపిక రంగరాజన్, సినీనటి యాంకర్ చిత్రలేఖ, సినీ ప్లే బ్యాక్ సింగర్ బేబీ వేద వాగ్దేవి పాల్గొంటున్నారన్నారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. మహిళలు ఎక్కడైతే గౌరవింపబడతారో అక్కడ దేవతలు సంచరిస్తారని, మన సంస్కృతి సాంప్రదాయాలు పదిలంగా ఉంటాయనే నమ్మకంతో నేడు మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో పోటీపడి ముందుకు వెళుతున్నా ఇంకా ఆడపిల్లల పట్ల వివక్షత కనిపిస్తుందన్నారు. పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

లబ్ధిదారులకు పథకాలు అందజేయాలి

ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ బొమ్మిడి నాయకర్

ప్రజాశక్తి – నరసాపురం



వసంత రావును సన్మానిస్తున్న నాయకర్

ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు లబ్ధిదారులకు నేరుగా అందేలా సొసైటీ అధ్యక్షులు కృషి చేయాలని ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ బొమ్మిడి నాయకర్ అన్నారు. పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన 20 మంది ఫిషర్ మెన్ సొసైటీ అధ్యక్షులకు నాయకర్ సన్మానం చేశారు. ఈ సందర్భంగా నాయకర్ మాట్లాడుతూ సొసైటీ ద్వారా ప్రభుత్వ పథకాలను తీసుకెళ్లాలన్నారు. ప్రతి ఒక్క సభ్యుడికి సొసైటీ ద్వారా న్యాయం చేయాలని సూచించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే ఆ సమస్యను పరిష్కరించేందుకు తన వంతుగా కృషి చేస్తానన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను మన కూటమి నాయకులు చేయవద్దన్నారు. త్వరలో జిల్లా అధ్యక్షుల ఎన్నికలు జరగనున్నాయని, ఆ పదవికి సరైన వ్యక్తిని ఎన్నుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మైలా వసంత రావు, ఒడుగు ఏసు బాబు, వాకాడి కనక రాజు పాల్గొన్నారు.

మధ్యవర్తిత్వంపై అవగాహన

ప్రజాశక్తి – తాడేపల్లిగూడెం

క్రిమినల్, సివిల్ కేసులలో మధ్యవర్తిత్వం ద్వారా కేసులను రాజీ చేసి కక్షిదారులకు విముక్తి కలిగించాలని 11వ అదనపు జిల్లా జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్ షేక్ సికిందర్ బాషా తెలిపారు. శనివారం స్థానిక బార్ అసోసియేషన్ హాల్లో న్యాయవాదులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసులను మధ్యవర్తిత్వం ద్వారా రాజీ కుదరడం వల్ల ఇరువర్గాల కక్షిదారులకు న్యాయం జరగడంతోపాటు కోర్టులపై పని భారం కొంతమేరకు తగ్గుతుందన్నారు. ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి డి.అరుంధతి మాట్లాడుతూ కక్షిదారుల ప్రధాన సమస్యలను గుర్తించి, దానికి తగిన పరిష్కారంలో ఇరువర్గాలకు సయోధ్య కుదిర్చి రాజీపరచడమే మధ్యవర్తిత్వ ప్రధాన ఉద్దేశమన్నారు. ఈ సదస్సులో బార్ అసోసియేషన్ అధ్యక్షులు దూలం విజయకుమార్, నామినేటెడ్ మెంబర్ సిరినిడి విజయలక్ష్మి, న్యాయవాది జివి.ద్వారకానాథ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.

నరసాపురం : కాలయాపన లేకుండా కేసుల్ని మధ్యవర్తిత్వం ద్వారా ఇరువర్గాలు పరిష్కరించుకునేలా న్యాయవాదులు కృషి చేయాలని అదనపు సివిల్ జడ్జి(జూనియర్ డివిజన్) కె.శ్రీనివాస్ అన్నారు. శనివారం కోర్టు హాల్లో మధ్యవర్తిత్వంపై న్యాయవాదులకు అవగాహన కల్పించారు. కోర్టుల్లో కేసుల సంఖ్య పెరిగిపోతుందన్నారు. ఆస్తి, కుటుంబ తగాదా కేసులే ఎక్కువగా ఉంటున్నాయన్నారు. ఇటువంటి కేసుల్లో ఇరుపార్టీలకు అవగాహన కల్పించి, రాజీ ధోరణి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు చేగొండి బాలాజీ, పుల్లాజీ, వైస్ ఫణికర్, కొప్పినీడి పద్మజులు పాల్గొన్నారు.

పారా లీగల్ వాలంటీర్ల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ

తాడేపల్లిగూడెం: తాడేపల్లిగూడెం కోర్టు పరిధిలోని ఏడు మండలాల నుంచి పారా లీగల్ వాలంటీర్ల(న్యాయ సేవ సహాయకులు)గా పనిచేసేందుకు పదో తరగతి, ఆపై విద్యార్హత గలవారి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు 11వ అదనపు జిల్లా జడ్జి షేక్ సికిందర్ బాషా శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రిటైర్డ్ ఉపాధ్యాయులు, ఉద్యోగులు, సోషల్ వర్క్ స్టూడెంట్, లా విద్యార్థులు, అంగన్వాడీ కార్యకర్తలు, డాక్టర్లు, సేవా సంస్థల ప్రతినిధులు, మహిళా గ్రూపులు, మైత్రి సంఘ సభ్యులు పారా లీగల్ వాలంటీర్లుగా దరఖాస్తు చేసుకోవచ్చునని పేర్కొన్నారు. విద్యార్హత కాపీలతో తాడేపల్లిగూడెం కోర్టులోని మండల న్యాయ సేవా కమిటీ సభ్యులను సంప్రదించాలని తెలిపారు.

తణుకు : ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఛైర్మన్, నాలుగో అదనపు జిల్లా జడ్జి డి.సత్యవతి అన్నారు. శనివారం స్థానిక కోర్టు ఆవరణలో రాష్ట్ర న్యాయసేవా సంస్థ గుంటూరు, జిల్లా జడ్జి ఆదేశాల మేరకు ఆమె మాట్లాడారు. తణుకు కోర్టు పరిధిలో ఉన్న 7 మండలాల నుంచి పారాలీగల్ వాలంటీర్ల(న్యాయ సేవా సహాయకులు)గా నియామకానికి దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు(రిటైర్డ్ ఉద్యోగులు/ఉపాధ్యాయులు), కళాశాల లెక్చరర్స్ కూడా అర్హులే, సీనియర్ సిటిజన్స్, సోషల్ వర్కర్లు, స్టూడెంట్స్, అంగన్వాడీ కార్యకర్తలు, డ్వాక్రా మహిళలు, ఆశా కార్యకర్తలు, డాక్టర్స్(ప్రభుత్వ ప్రయివేట్), లా చదివే స్టూడెంట్స్, ఎన్జిఒ సభ్యులు, లయన్స్ క్లబ్, రోటరీ క్లబ్, ఇన్నర్ వీల్ క్లబ్, రెడ్క్రాస్ సేవకులు, మహిళా సంఘాల్లో సేవా కార్యక్రమాలు చేసే కార్యకర్తలు, సేవాదృక్పథం కలవారు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు తమ బయోడేటా, విద్యార్హత జిరాక్స్ కాపీలు జత చేసి తణుకు కోర్టులో అందజేయాలన్నారు. వివరాలకు ల్యాండ్ లైన్ నెంబరు 08819241133, న్యాయ సేవా కమిటీ సిబ్బంది సెల్ నెంబరు 9704127956, 9381287708 లను సంప్రదించాలని తెలిపారు.

సైనికుల సంక్షేమానికి అండగా నిలవాలి : కలెక్టర్

ప్రజాశక్తి – భీమవరం

ఫ్లాగ్ డే ఫండ్కు విరివిగా అందజేసి దేశ రక్షణలో భాగమై నిలుస్తున్న మన సైనికుల సంక్షేమానికి అండగా నిలవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కోరారు. ఫ్లాగ్ డే సందర్భంగా శనివారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ నాగరాణికి ఫ్లాగ్ డే ఫండ్ (ప్రదర్శించి), జిల్లాలో తొలి ఫ్లాగ్ డే ఫండ్ మొత్తాన్ని విద్యార్థులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మన దేశ సరిహద్దులను కాపాడేందుకు దేశ రక్షణలో తమ ప్రాణాలను అంకితమిచ్చి త్యాగం చేసిన సైనికులను, యూనిఫాంలో ఉండే ధైర్యవంతులైన సైనికులను, మాజీ సైనికులను స్మరించుకునేందుకు రోజు సాయుధ దళాల పతాక దినోత్సవం(ఫ్లాగ్ డే) పాటిస్తున్నామన్నారు. యువకులు 15–18 ఏళ్ల వయస్సులోనే తమ కుటుంబాలను వదిలి సాయుధ దళాలలో చేరుతున్నారని, తిరిగి 35–45 ఏళ్ల వయస్సులో ఆర్మీ నుంచి రిటైర్ అవుతారన్నారు. ఇటువంటి వారి కుటుంబాలలో వారి పిల్లల చదువులకు, ఆదుకోవడానికి ఫ్లాగ్ డే ఫండ్ ఉపయోగ పడుతుందని తెలిపారు. డిఎన్ఆర్ కళాశాల ఫ్లాగ్ డే ఫండ్ రూ.23,764 చెక్కును జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక్ వెల్ఫేర్ అధికారి కెవిఎస్ ప్రసాదరావు, డిఎన్ఆర్ కళాశాల కెప్టెన్ డాక్టర్ ఎ.వీరయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

బాస్కెట్ బాల్ క్రీడా పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి – పెనుమంట్ర

క్రీడలు యువతకు దేహ, మానసిక బలాన్ని కలిగిస్తాయని మాజీ మంత్రి, ఆచంట ఎంఎల్ఎ పితాని సత్యనారాయణ అన్నారు. శనివారం సాయంత్రం మార్టేరులోని బాస్కెట్ బాల్ క్రీడా ప్రాంగణంలో రాష్ట్రస్థాయి సీనియర్ స్త్రీ, పురుషుల బాస్కెట్ బాల్ టోర్నమెంట్ను ఆయన ప్రారంభించారు. బాస్కెట్ బాల్, రన్నింగ్, కబడ్డీ వంటి క్రీడల్లో గొప్ప క్రీడాకారులను అందించిన ఘనత మార్టేరుకు దక్కుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు, క్రీడా కారులకు ప్రోత్సాహం, అవకాశాలు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని నరసాపురం ఆర్టీసీ డిపో మేనేజర్ సత్తి సుబ్బన్నరెడ్డి, పలు రాష్ట్రాల్లోని ప్రాంతాల బాస్కెట్ బాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

కేన్సర్ బాధితునికి సాయం

ప్రజాశక్తి – పాలకొల్లు

మండలంలోని గొరింటాడ గ్రామానికి చెందిన ముచ్చర్ల రామలక్ష్మి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుంది. ఈమెకు వైద్య సహాయం నిమిత్తం వసుధ ఫౌండేషన్ ఛైర్మన్ వెంకట రామరాజు రూ.15 వేల చెక్కును పంపించగా శనివారం పాలకొల్లు విజయ ల్యాబ్ అధినేత కొమ్ముల మురళీకృష్ణ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో వసుధ ఫౌండేషన్ కన్వీనర్ పి.బుద్ధరాజు పాల్గొన్నారు. రామలక్ష్మి తల్లి ఆదిలాల శేషవేణి ఈ సందర్భంగా వెంకటరామరాజుకు కృతజ్ఞతలు తెలిపారు.

నేరాలు – ఘోరాలు

కోడిపందేల నిర్వాహకులు అరెస్ట్

ప్రజాశక్తి – ఆచంట

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని ఆచంట ఎస్ఐ వెంకటరమణ అన్నారు. మండలంలోని అయోధ్య లంక గ్రామంలో శనివారం కోడి పందేలు నిర్వహిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు తమ సిబ్బందితో దాడులు చేసి ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.6,250 స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం – ప్రజా పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈ క్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

ఘనంగా మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశాలు

ప్రజాశక్తి – ఉండి

విద్యార్థులను సన్మార్గంలో నడిపించాల్సిన బాధ్యత గురువుల తర్వాత తల్లిదండ్రులపైన ఉందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ డి.ఉమామహేశ్వరరావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో శనివారం అన్ని పాఠశాలల్లోనూ మెగా పేరెంట్, టీచర్ ఆత్మీయ సమావేశాలను నిర్వహించారు. ఉండి మండలం చెరుకువాడ, ఉండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సమావేశాలలో ముఖ్య అతిథులుగా డాక్టర్ డి.ఉమామహేశ్వరరావు, రాష్ట్రీయ బాల్ స్వాస్త్య కార్యక్రమం జిల్లా ప్రాజెక్టు అధికారి డాక్టర్ గులాబ్ రాజ్ కుమార్, ఆకివీడు సిఐ జగదీశ్వర్ రావు, మండల తహశీల్దార్ కె.నాగార్జున, ఎంపిడిఒ ఎస్.రవీంద్ర, మండల విస్తరణ అధికారి వెంకట్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి.సాయి

తాడేపల్లిగూడెంలో..

చంద్ర, ఉండి ఎస్ఐ మహమ్మద్ నశీరుల్లా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులను సన్మార్గంలో నడిపించేందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని సూచించారు.

ఆచంట : విద్యార్థుల చదువుతోపాటు వారి నడవడిక, క్రమశిక్షణపై తల్లిదండ్రులకు అవగాహన కలిగి ఉండాలని సర్పంచి కోట సరోజిని అన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ఆచంట ఎంవిఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంఇఒ ఎ.ఉషారాణి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముందుగా విద్యార్థులతో ఆటలు, ముగ్గుల పోటీలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకర్షించాయి. మండలంలో ఆచంట, కొడమంచిలి, పెదమల్లం, కోడేరు, అయోధ్య లంక, భీమలాపురం, వల్లూరు, కరుగోరుమిల్లి, కందరవల్లి, పెనుమంచిలి, ఆచంట వేమవరం, శేషమ్మ చెరువు గ్రామాల్లో

తణుకు : మాట్లాడుతున్న ఎంఎల్ఎ రాధాకృష్ణ

ఆయా పాఠశాలలో ప్రధానోపాధ్యాయుల అధ్యక్షతన తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ జి.పిచ్చయ్య, ఎంపిడిఒ పూర్ణ బాబ్జి, తహశీల్దార్ జి.కనకరాజు, సోషల్ వెల్ఫేర్ అధికారిని శోభారాణి, ఎంఇఒ–2 పి.రాజేంద్రప్రసాద్, ఎస్ఐ వెంకటరమణ, వివిధ శాఖల అధికారులు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



పాలకొల్లు రూరల్లో..

తాడేపల్లిగూడెం: విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తాడేపల్లిగూడెం పట్టణ సిఐ ఎ.సుబ్రహ్మణ్యం సూచించారు. శనివారం జెడ్పి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశంలో ముఖ్యఅతిథిగా టౌన్ సిఐ సుబ్రహ్మణ్యం పాల్గొని మాట్లాడుతూ స్కూల్ విద్యార్థులకు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, వాటి వాడకం వల్ల వచ్చే అనర్థాలపై అవగాహన కల్పించారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు పట్టణ సిఐ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎం.సత్యనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు

మొగల్తూరులో..

వీరవాసరం : తోలేరులో నృత్యం చేస్తున్న బాలికలు

పాల్గొన్నారు.

వీరవాసరం : స్థానిక ఎంఆర్కె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం ప్రధానోపాధ్యాయుడు జుత్తిగ శ్రీనివాస్ అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సమావేశంలో ముందుగా తరగతి ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రగతి నివేదికను తల్లిదండ్రులతో చర్చించారు. కార్యక్రమంలో భాగంగా తల్లిదండ్రులకు విడివిడిగా ముగ్గుల పోటీలు, టగ్ ఆఫ్ వార్ పోటీలు నిర్వహించారు. వీరవాసరం ఎస్ఐ రాజకుమార్ విద్యార్థులకు, తల్లిదండ్రులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. పూర్వ విద్యార్థి సంఘం అధ్యక్షులు గుండా రామకృష్ణ, వీరవల్లి రామకృష్ణ, మద్దాల తాతారావు, మత్యాల సత్యనారాయణ, సబ్బారపు వెంకటరావు, సంధి జయరాజు, ఎస్ఎంసి కోఆప్టెడ్ సభ్యులు కిషోర్, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు, విద్యార్థులు తల్లిదండ్రులను ఉద్దేశించి సందేశాలను ఇచ్చారు. పాఠశాల ప్రథమ సహాయకులు శనివారపు ప్రసాద్, ఇతర ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కాళ్ల : తల్లిదండ్రులు, విద్యార్థులు సమిష్టిగా కృషి చేస్తే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు అందించవచ్చని సర్పంచి బూడి నాగమణి సత్యనారాయణ అన్నారు. కోపల్లె హైస్కూల్లో తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రధానోపాధ్యాయులు నిర్మలాదేవి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచి బూడి వెంకట పరాలు, స్కూల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు కె.బంగార్రాజు, వి.రామరాజు, ఎస్ఎంసి వైస్ ఛైర్మన్ జి.సుధారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భీమవరం కృష్ణ సిల్క్, శంకర్ సిల్క్స్ అధినేత సునిల్ అగర్వాల్ పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు 120 మందికి పెన్స్ అండ్ పాడ్స్ బహూకరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లులకు ముగ్గులు పోటీలు, తండ్రులకు టగ్గాఫ్ వార్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. పాఠశాల స్టాఫ్ సెక్రటరీ కె.సుబ్బరాజు, మాణిక్యాలరావు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

మొగల్తూరు : పాఠశాలల అభివృద్ధికి అందరూ బాధ్యతగా కృషి చేయాలని ఎంపిడిఒ సిహెచ్.త్రిశూలపాణి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో భాగంగా తల్లిదండ్రుల, ఉపాధ్యాయ ఆత్మీయ సమావేశాన్ని మండలంలోని 68 ప్రాథమిక పాఠశాలలు, నాలుగు ప్రాథమిక ఉన్నత పాఠశాలలు, 10 జెడ్పి ఉన్నత పాఠశాలలు మొత్తం 82 పాఠశాలల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొగల్తూరులోని పెనుమత్స రంగరాజ జెడ్పి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వర్ధమాన రవి శంకర్ సర్కార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తహశీల్దార్ కె.రాజ కిషోర్, ఎంఇఒ యు.శామ్యూల్ జాన్, పేరెంట్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మండలంలోని కేపీ పాలెంలో ఉన్న జెడ్పి ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశం పురస్కరించుకొని విద్యార్థుల తల్లిదండ్రులకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పాఠశాలలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పోటీలలో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జంగా నరసింహమూర్తి, పాఠశాల సిబ్బంది చింతపల్లి కృష్ణమోహన్, టిడివి.ప్రసాద్, ఎస్ఎంసి ఛైర్మన్ బొక్కా ప్రసాద్, కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పాలకొల్లు రూరల్: మండలంలోని లంకలకోడేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తల్లిదండ్రుల కమిటీ ఛైర్మన్ ఐ.రామకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా నరసాపురం సబ్ కలెక్టర్ దాసి రాజు, సమగ్ర శిక్ష జిల్లా సిఎంఒ వై.చంద్రశేఖర్, పాఠశాల వైస్ ఛైర్మన్ కె.ఉషారాణి, సమగ్ర శిక్ష జిల్లా ఎంఐ ఎస్.సుబ్రహ్మణ్యం, ఎండిఒ ఎన్.ఉమామహేశ్వరరావు, తహశీల్దార్ వై.దుర్గా కిషోర్, ఎంఇఒ 2 ఆర్విఎస్ జి.శర్మ, పూర్వ విద్యార్థి సంఘం అధ్యక్షులు పి.వెంకట రామ సూర్యనారాయణ రాజు విచ్చేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ దాసిరాజు మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకుని వృద్ధిలోకి రావాలని, దానికి తగినన్ని వసతులు ఈ పాఠశాలలో ఉన్నాయని తెలియజేశారు. ప్రధానోపాధ్యాయులు గొల్ల జనార్ధన్ రావు, స్పెషల్ ఆఫీసర్ ఎ.లక్ష్మి, దాత డివి.త్రినాధరావు పాల్గొన్నారు.

శివదేవుని చిక్కాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యా కమిటీ ఛైర్మన్ మైపాల నాగలక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆటల పోటీలు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పొట్ల రాము, వైస్ ఛైర్మన్ తాడి చిట్టిబాబు, ఎంట్రాప్రగడ మూర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తణుకు : డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు విద్యార్థి దశ నుంచే అవగాహన కలిగి ఉండాలని తణుకు ఎంఎల్ఎ ఆరిమిల్లి రాధాకృష్ణ సూచించారు. శనివారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశం జరిగింది. అనంతరం యాంటీ డ్రగ్స్ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ రాధాకృష్ణ మాట్లాడుతూ ఎవరైనా మాదకద్రవ్యాల రవాణా, వినియోగం చేస్తే చట్టప్రకారం శిక్షార్హులవుతారన్నారు. తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులతో అనుసంధానంగా పనిచేయాలని, అప్పుడే విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుందన్నారు. అనంతరం ఆటల పోటీలు నిర్వహించి పేరెంట్స్కి బహుమతుల ప్రధానం

ఆచంటలో..

చేశారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం అందరికీ అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్కుమార్, ఆర్డిఒ కె.కౌసర్భానో, డిఎస్పి విశ్వనాథ్, తహశీల్దార్ డివిఎస్ఎస్ అశోక్వర్మ, ఎంఇఒ 2 హైమావతి, ఎపిసి శ్యామసుందర్ పాల్గొన్నారు.

భీమవరం టౌన్ : పిల్లలందరినీ బడులకు పంపించి వారికి పుస్తక పఠనం పట్ల ఆసక్తిని కల్పించాలని భీమవరం ఆర్డిఒ ప్రవీణ్ కుమార్ రెడ్డి కోరారు. చిన

కాళ్ల : కోపల్లె హైస్కూల్లో బహుమతులతో విద్యార్థినులు

ఆమిరంలోని జెడ్పి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.అనురాధ, ఎస్ఆర్కెఆర్ ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపల్ మురళీకృష్ణంరాజు, ఎస్ఎంసి ఛైర్మన్ ఎస్.సంజీవరెడ్డి, ఎంపిడిఒ మురళీ గంగాధర్, ఎంఇఒ వేంద్ర వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచి బుద్ధరాజు శ్రీనివాస రాజు, బూసి బెనర్జీ పాల్గొన్నారు.

మండలంలోని వెంప గ్రామం పెద్ద పేట ఎంపిపి స్పెషల్ స్కూల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల

ఉండి..

మెగా ఆత్మీయ సమావేశం ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం వీరవిల్లి రమేష్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు, విద్యార్థి దశ నుంచి ఒక ఉన్నతమైన ఆలోచనతో చదువుకుంటే అనేక ఉన్నతమైన పదవులు చేపడతారన్నారు. సర్పంచి ఇంజేటి రాజేశ్వరి, ఎంపిటిసి చిలకపాటి కుమారి, కలిదిండి మురళీరాజు, సానబోయిన త్రిమూర్తులు, పూర్వ విద్యార్థులు చిలకపాటి సూర్య ప్రకాష్ పాల్గొన్నారు.

భీమవరం టౌన్..

ఘనంగా సుబ్రహ్మణ్యేశ్వర షష్ఠి ఉత్సవాలు

ప్రజాశక్తి – వీరవాసరం

మండలంలోని వివిధ గ్రామాలలో సుబ్రహ్మణ్యేశ్వర షష్ఠి ఉత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. వీరవాసరం, తోలేరు, తోకలపూడి గ్రామాలలో షష్ఠి తీర్థంను తిలకించి, ఆయా ఆలయాలలో భక్తులు స్వామివార్లను దర్శించుకున్నారు. గత ఇరవై సంవత్సరాలుగా తోలేరు గ్రామంలో షష్ఠి ఉత్సవాలలో సాంస్కృతిక కార్యక్రమాలు మండల ప్రజానీకాన్ని అలరిస్తున్నాయి. ఇక్కడ షష్ఠి ఉత్సవాలను పురస్కరించుకుని షష్ఠి సామాజిక ఇతివృత్తాలతో శ్రీసుబ్రహ్మణ్యేశ్వర కళాపరిషత్ ఆధ్వర్యంలో నాటిక పోటీలు నిర్వహించడం విశేషం. జిల్లాలో అత్తిలి తరువాత అంతటి స్థాయి ఇక్కడ షష్ఠి ఉత్సవాలు ప్రసిద్ధిగాంచాయి. ఈ సందర్భంగా ఆలయాల వద్ద అన్నసమారాధనలో భక్తులు పాల్గొన్నారు. వీరవాసరం ఎస్ఐ ఆదేశాల మేరకు పోలీసులు ఇక్కడ బందోబస్తు నిర్వహించారు.

ఆచంట : ఆచంటలోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం శనివారం కిటకిటలాడింది. పరిసర ప్రాంతాల నుంచి యాత్రికులు స్వామివారిని పెద్ద సంఖ్యలో దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి, పూలు పగడాలను యాత్రికులు సమర్పించారు. ఆలయ ప్రాంగణం వద్ద అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో అన్న సమారాధన నిర్వహించారు. కొడమంచిలి గ్రామంలో షష్ఠి వేడుకలు ఘనంగా జరిగాయి. స్వామివారి రథోత్సవం కన్నుల పండుగగా జరిగింది. వల్లూరు, ఆచంట వేమవరం, కరుగోరుమిల్లి, పెనుమంచిలి గ్రామాల్లో యాత్రికులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.

ఉండి: ఉండి రాజులపేటలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని శనివారం రాష్ట్ర పరిశ్రమలు, మౌలిక వసతుల కల్పన కార్పొరేషన్ ఛైర్మన్, ఉండి మాజీ ఎంఎల్ఎ, టిడిపి జిల్లా

ఉండి: మాట్లాడుతున్న మంతెన రామరాజు

అధ్యక్షులు మంతెన రామరాజు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సుబ్రహ్మణ్యేశ్వర షష్ఠి సందర్భంగా స్వామివారిని దర్శించుకోవడం జరిగిందని అన్నారు. స్వామివారి కరుణాకటాక్షాలతో గ్రామం సుభిక్షంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ వారిదైన రంగాలలో రాణించాలని ఆయన ఆకాంక్షించారు. మంతెన రామరాజు వెంట టిడిపి సీనియర్ నాయకులు ముదునూరి కృష్ణంరాజు, మంతెన సాయి లచ్చిరాజు, ముదునూరి రవివర్మ ఉన్నారు.

తాడేపల్లిగూడెం : సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆశీస్సులతో రాష్ట్రంలోని రైతులు, ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని వైసిపి రాష్ట్ర రైతు విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డీ రఘురాం నాయుడు ఆకాంక్షించారు. మండలంలోని నవాబ్ పాలెం



తాడేపల్లిగూడెంలో..

గ్రామంలోని శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని ఆయన దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా రఘురాం నాయుడు మాట్లాడుతూ నవాబ్ పాలెంలోని సుబ్రహ్మణ్యేశ్వర ఆలయం చాలా మహిమగల ఆలయమని, స్వామిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. జెడ్పిటిసి ముత్యాల ఆంజనేయులు, ఆలయ ట్రస్ట్ ఛైర్మన్, వైసిపి నాయకులు మద్దుకూరి మెహర్ ప్రసాద్, బండి శ్రీను, మంచాల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మొగల్తూరు : మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న సుబ్రమణ్యేశ్వర స్వామి ఆలయాలలో శనివారం షష్ఠి ఉత్సవాలను పురస్కరించుకుని పలుచోట్ల భారీ అన్న సమారాధన చేశారు. మొగల్తూరు, ముత్యాలపల్లి వారతిప్ప, కోమటి తిప్ప, పాతపాడు తదితర గ్రామాల్లో షష్ఠి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. షష్ఠి ఉత్సవాలను పురస్కరించుకొని కోమటితిప్ప, పాతపాడు గ్రామాల్లో మ్యూజికల్ ఆర్కెస్ట్రాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మొగల్తూరులోని శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం, ముత్యాలపల్లి, వారతిప్ప, పాతపాడు గ్రామాల షష్ఠి ఉత్సవాలను పురస్కరించుకుని భారీ అన్నసమారాధన చేశారు. ఆయా అన్న సమారాధనలలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. సమారాధనలో పాల్గొన్న ప్రజలకు ఎటువంటి ఆసౌకర్యాలు కలగకుండా ఉత్సవ కమిటీ సభ్యుల ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

పాలకొల్లు : పాలకొల్లు నాగరాజు పేటలో ఉన్న శ్రీవల్లీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయంకు ఏ అవసరం వచ్చినా చేయడానికి సిద్ధంగా ఉన్నానని మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్ఠి సందర్భంగా నాగరాజు పేటలోని శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాన్ని మంత్రి శనివారం తెల్లవారుజామున సందర్శించి స్వామివార్లను దర్శించుకున్నారు. భారీగా ప్రజలు తరలివచ్చారు.

పోటీ పరీక్షల పుస్తకాలు బహూకరణ

పాలకొల్లు : త్వరలో వివిధ పోస్టుల నోటిఫికేషన్ వెలువడుతుందని లైబ్రరీలో పోటీ పరీక్షల పుస్తకాలను విద్యార్థులు వినియోగించుకుని మంచి ఉద్యోగం సంపాదించి, కుటుంబానికి, సమాజానికి ఉపయోగపడాలని పాలకొల్లు తహశీల్దార్ యాళ్ల దుర్గా కిషోర్ కోరారు. శనివారం పాలకొల్లు శాఖ గ్రంథాలయంకు రూ.10 వేలు విలువ చేసే వివిధ పోటీ పుస్తకాలను ఆయన బహూకరించారు. కృష్ణ ప్రసాద్, ఎంబిబి సత్యనారాయణ పాల్గొన్నారు.



చాగంటి బ్రదర్స్ను సన్మానిస్తున్న గ్రామస్తులు

చాగంటి బ్రదర్స్కు సన్మానం

నరసాపురం: మండలంలోని లక్ష్మణేశ్వరం శివాలయం వద్ద జనసేన రాష్ట్ర కార్యదర్శి చాగంటి మురళీకృష్ణ(చిన్నా) ఆధ్వర్యంలో సుబ్రమణ్యేశ్వర స్వామి కళ్యాణం కనుల పండగగా జరిగింది. శనివారం ఆలయ ప్రాంగణంలో సుబ్రమణ్య షష్ఠి సందర్భంగా అన్న సమారాధన ఏర్పాటు చేశారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున జనం తరలివచ్చారు. స్వామివారిని శాసనసభ విప్, ఎంఎల్ఎ బొమ్మిడి నాయకర్, ఎంఎల్ఎ బొలిశెట్టి శ్రీనివాస్, ఉంగుటూరు ఎంఎల్ఎ ధర్మరాజు, రాజోలు ఎంఎల్ఎ దేవవర ప్రసాద్, జనసేన నాయకులు రెడ్డి అప్పల నాయుడు, పొలిశెట్టి శ్రీనివాస్ స్వామి వారిని దర్శించుకున్నారు. చాగంటి చిన్నా వీరికి ఘన స్వాగతం పలికారు. ఆలయ ప్రాంగణంలో సినీ గాయని మధుప్రియ పాడిన భక్తి గీతాలు అలరించాయి. అనంతరం గ్రామస్తులు చాగంటి బ్రదర్స్ను గజమాలలతో ఘనంగా సత్కరించారు.

మహారాజశ్రీ మొవ్వ జూనియర్ సివిల్జడ్జి
(జూనియర్ డివిజన్) కోర్టువారు
ఐ.ఏ. నెం. 665/2024 ఇన్
ఓ.యస్. నెం. 118/2019

బిట్వీన్ :
మహేళి శివశంకర రాజు .... పిటీషనర్/వాది
మరియు
దంతులూరి రవివర్మ వగైరా
..... రెస్పాండెంట్స్/ప్రతివాదులు

టు,
డి1 : దంతులూరి రవివర్మ, తండ్రి : విజయవర్మ, హిందూ, వయస్సు 43 సం॥లు, వ్యాపారం, డోర్ నెం. 11–13–29, కందికట్ల వారి వీధి, గునుపూడి గ్రామం, భీమవరం, భీమవరం మండలం, పశ్చిమగోదావరి జిల్లా.

పై నెంబరు ఐ.ఏ.లోని దావాలో సదరు కోర్టువారి నుండి మీకు చాలాసార్లు దావా సమన్లు పంపించినారు. మీరు ఉద్దేశ్య పూర్వకంగా పుచ్చుకొనని యెడల చివరకు ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియజేయమని కోర్టువారు ఆర్డరు వేసియున్నారు. మీ హాజరు నిమిత్తం ది. 10–12–2024వ తేదీన ఉదయం 10–30 గం.లకు పై కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

మొవ్వ
ది.7–12–2024
సర్వా రామ్మోహన్ ప్రసాద్,
పిటీషనర్ / వాది తరపు న్యాయవాది,
మొవ్వ.

మహారాజశ్రీ పెద్దాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.435/2023 in O.S.28/2008

Betwee:
లంక రాంబాబు ...పిటిషనర్
and
కొరుప్రోలు నాగరాజు(డైడ్)వగైరా ...రెస్పాండెంట్లు

To.
R9. నవుడు నాగలక్ష్మి W/0.నూకరాజు, వయస్సు 37 సం॥లు. సా॥జంగారెడ్డి గూడెం, ప॥గో॥జిల్లా
R10. సబ్బారపు యేసమ్మ W/0.వాసు, వయస్సు 36 సం॥లు, సా॥పట్టిసీమ, ప॥గో॥జిల్లా
R12. కైశర్ల వీరబాబు S/0 సాంబమూర్తి, వయస్సు 45 సం॥లు. సా॥జంగారెడ్డి గూడెం, ప॥గో॥జిల్లా
R13. కైశర్ల చిన్న S/0 సాంబమూర్తి, వయస్సు 39 సం॥లు. సా॥ జంగారెడ్డి గూడెం, ప॥గో॥జిల్లా

ఈ నంబర్ దావాలో చనిపోయిన 4వ ప్రతివాది అయిన కైశర్ల చంటికి మిమ్ములను వారసులుగా చేర్పించమని, పిటీషనర్ పై నంబర్ I.A.435/2023 పిటిషన్ దాఖలు చేసినందున మీకు నోటీసు నిమిత్తం ది.వి. 13–12–2024 తేదికి వాయిదా వేసినారు. కావున మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యడల మీరు ది.వి. 13–12–2024 తేదిని ఉదయం 10.30 నిమిషాల నుండి పై కోర్టు వారి ఎదుట హాజరై తెలియపరచుకోవలెను. లేని యడల మీ పరోక్షమున తీర్మానించడమగును.

(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
సాదే నరసింహారావు
T(సాదే) జయశ్రీ అపూర్వ
అడ్వకేట్స్, రామారావుపేట
పెద్దాపురం–533437
పెద్దాపురం సెల్:9885084194
06-12-2024 పిటీనర్ తరపు న్యాయవాదులు

IN THE COURT OF THE 2nd ADDITIONAL CIVIL JUDGE CUM 2nd ADDL. JUDICIAL MAGISTRATE OF 1st CLASS AT BHIMAVARAM
I.A.No.176/2023 in O.S.No.419/2023

Between:
Kalla Harinadh Babu ...Petitioner/Plaintiff
And
Jakkamsetty Padmavathi and 3 Others ...Respondents/Defendants

2nd Respondent/Defendant:
Kadali Pavani Kumari, W/o.Srikanth, D.No.13-5-3, Guduri Anjaneyulu Streeet, 16th Ward, Gunupudi, Bhimavaram, West Godavari Dist., A.P.

పై నెంబర్లు I.A.176/2023 మరియు దావా నెంబరు 419/2023లోను పిటిషనర్/వాది అనేక పర్యాయములు మీకు నోటీసులు కోర్టు ద్వారాను, పోస్టల్ ద్వారాను పంపించినను, సదరు I.A. నోటీసులు, దావా సమనులను మీరు ఉద్దేశ్యపూర్వకముగా అందుకొనియుండుట లేదు. అందువలన శ్రీగౌరవనీయులైన కోర్టు వారు Substitute Service ద్వారా అమలు చెయ్యమని ఆర్డరు వేసియున్నారు. మీరు ది.19.12.2024 తేదీన ఉదయం గం.10.30 ని॥లకు స్వయముగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరై పైకోర్టు వారి యెదుట మీ యొక్క ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. అట్లు హాజరు కానిచో పరోక్షములో సదరు పిటిషన్ మరియు దావాను తీర్మానించబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది : 19-12-2024
భీమవరం పి.రాజారావు
అడ్వకేట్, భీమవరం.
సెల్: 94401 30111.